తెరుచుకున్న 'మధ్య గేటు'

ఫలించిన ఎంపీ వద్దిరాజు కృషి

తెరుచుకున్న గాంధీచౌక్ మధ్య గేటు

ఖమ్మం, మార్చి 25: కొంతకాలంగా మూత పడి న ఖమ్మం మధ్య గేటు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర చొరవతో ఎట్టకేలకు తెరుచుకుంది. మంగళవారం నుంచి పూ ర్తిస్థాయిలో రాకపోకలను పునరుద్ధరించడంతో గాంధీచౌక్, కమాన్‌బజార్ వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం రైల్వేస్టేషన్‌లో మూడో ప్లాట్‌ఫాం విస్తరణ పనులు జరుగుతున్న దృష్ట్యా మధ్య గేటును నాలుగు నెలల క్రితం అధికారులు మూసివేశారు. అప్పటి నుంచి గాంధీచౌక్, కమాన్‌బజార్ మధ్య వ్యాపార లావాదేవీలు మందగించాయి. ఈ రెండు ప్రాంతాల మధ్య సరుకు రవాణాకు కూడా ఇబ్బంది ఏర్పడింది. గేటు మూసివేతతో తాము పడుతున్న ఇబ్బందులను ఇరు ప్రాంతాల వ్యాపారులు ఎంపీ రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. మధ్య గేటు వద్ద అండర్ పాస్ నిర్మించాల్సిన అవశ్యకతను వివరించారు. అప్పటి వరకు మూసి ఉన్న గేటు తెరిపించి రాకపోకలు పునరుద్ధరించాలని కోరారు. ఆయన విజ్ఞప్తికి స్పందించి రైల్వే మంత్రి, అధికారులు పనులు వేగవంతం చేశారు. ఎట్టకేలకు మధ్య గేటును తెరిచి మంగళవారం నుంచి పూర్తిగా రాకపోకలు పునరుద్ధరించారు.

మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి

రైతులతో కలిసి మక్కలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంద్రావతి

కొణిజర్ల, మార్చి 25: జిల్లాలో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కొణిజర్ల బీబీసీ సమీపంలో కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న రాసులను పరిశీలించి రైతులతో మాట్లాడానేజ కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర అందించి సకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ సర్కారులో రైతులు అరిగోస పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జగదీష్, షేక్ మౌలానా, రైతులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం, మార్చి 25: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మరొకసారి మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఏ ఒక్క మండలంలో కూడా రుణమాఫీ వందకు 30 శాతం కూడా పూర్తి చేయలేదని దుయ్యబట్టారు. కానీ అసెంబ్లీ సాక్షిగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 100 శాతం రుణమాఫీ అయిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ శీలం కవిత, నాయకులు షేక్ మస్తాన్‌వలి, శ్రీపాలశెట్టి తిరుపతిరావు, యరమల కృష్ణారెడ్డి, బొర్రా నర్సింహారావు, కాశేశ్వరరావు, హుస్సేన్, తోట శ్రీను, రామకృష్ణ పాల్గొన్నారు.

నేరస్తులు తప్పించుకోవడానికి వీల్లేదు

నేర సమీక్షలో సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, మార్చి 25: సమాజంలో నేరం చేస్తే శిక్షల నుంచి తప్పించుకోలేమనే భావన నేరస్తుల్లో కలిగించాలని సీపీ సునీల్‌దత్ పోలీస్ అధికారులకు సూచించారు. కమిషనరేట్‌లోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులతో మంగళవారం నిర్వహించిన నేర సమీక్షలో ఆయన మాట్లాడారు. కీలకమైన కేసుల్లో కేసుల నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖలు వరకు ప్రతి అంశంలోనూ ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. తీవ్రమైన నేరాలు, పోక్సో, అట్రాసిటీ కేసుల దర్యాప్తులో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ట్రైనీ ఐపీఎస్ అధికారి సాయిరిత్విక్, ఏడీసీపీ నరేశ్‌కుమార్, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, రెహమాన్, రఘు, వెంకటేశ్, సాంబరాజు, రవి, సర్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'సికిల్‌సెల్ అనీమియా పట్ల అవగాహన ఉండాలి'

ఖమ్మం సిటీ, మార్చి 25: సికిల్‌సెల్ అనీమియా వ్యాధి పట్ల వైద్య సిబ్బందికి అవగాహన ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి అన్నారు. జాతీయ సికిల్‌సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ గైడెన్స్ ప్రకారం జిల్లా ప్రధాన ఆసుపత్రి, పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల్లో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ట్రైబర్ వెల్ఫేర్ టీచర్లకు జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐడీవోసీలో మంగళవారం నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో పీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు కలిసి 87,448 మంది గిరిజనులకు స్క్రీనింగ్ నిర్వహించారని తెలిపారు. వారిలో వ్యాధి తీవ్రత కలిగిన వారు ఐదుగురిని, క్యారియర్లు 274 మందిని గుర్తించి సికిల్‌సెల్ పోర్టల్‌లో వివరాలు నమోదుచేసి చికిత్స అందిస్తున్నామని వెల్లడించారు. వైద్యాధికారులు సైదులు, చందునాయక్, మధువరన్, గణేశ్‌నాయక్, వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంపై నుంచి పడి వ్యక్తి మృతి

సత్తుపల్లిటౌన్, మార్చి 25: ద్విచక్ర వాహనంపై వెళ్తూ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టి వ్యక్తి మృతిచెందిన ఘటన మంగళవారం మండలంలోని చెరుకుపల్లి గ్రామశివారులో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన పత్తిపాటి వినోద్‌కుమార్ (32) సత్తుపల్లి సింగరేణి బొగ్గు రవాణా లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో వినోద్‌కుమార్ ద్విచక్ర వాహనంపై వెళ్తూ మంగళవారం చెరుకుపల్లి గ్రామ శివారు అడవి ప్రాంతంలో చెట్టును ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

జీపునకు నిప్పంటించిన దుండగులు

సత్తుపల్లిటౌన్, మార్చి 25: మండలంలోని బేతుపల్లి గ్రామానికి చెందిన చాంద్‌పాషా ఇంటి వద్ద పార్క్ చేసిన మహేంద్ర జీపుపై గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి పెట్రోల్ పోసి దగ్ధం చేశారు. అర్ధరాత్రి కొందరు వ్యక్తులు కారులో వచ్చి జీపుపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కల వారు తేరుకొనే లోపే ఆగంతకులు పారిపోయారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సదాశివునిపేటలో చోరీ

సత్తుపల్లిటౌన్, మార్చి 25: మండలంలోని సదాశివునిపేటలో ఓ ఇంటిలో చోరీ జరిగింది. మూడు రోజుల క్రితం సదాశివునిపేట గ్రామానికి చెందిన కాలినేని రాజేశ్ తన తల్లి వైద్యపరీక్షల నిమిత్తం హైదరాబాద్ వెళ్లారు. వైద్యపరీక్షల అనంతరం మంగళవారం ఇంటికి వచ్చి చూడగా ఇల్లు మొత్తం చిందరవందరగా బీరువా తాళాలు పగలగొట్టి ఉన్నాయి. ఇంట్లో ఉన్న బంగారు, వెండి నగదు చూసుకోగా దొంగలు దొంగిలించారని గుర్తించారు. వెంటనే సత్తుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇంటిని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంట్లో ఉన్న సుమారు రూ.7 లక్షల బంగారం, వెండి ఆభరణాలు, రూ.30 వేలు నగదు ఎత్తుకెళ్లారు.

రామదాసు సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

కూసుమంచి(నేలకొండపల్లి), మార్చి 25: నేలకొండపల్లిలోని భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం వికలాంగులు, పేదలకు దుప్పట్లను ఎస్సై సంతోశ్ పంపిణీ చేశారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్‌కుమార్, దేవీ ప్రసాద్, లక్ష్మయ్య, కోటేశ్వరరావు, నారాయణరావు, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

'ఆశా'లపై దాడులు హేయం

- హామీలు అమలుచేయాలని అడిగితే అణిచివేస్తారా?
- హైదరాబాద్‌లో ఆశాల అరెస్టులపై సంఘాల నేతల ఫైర్
- జిల్లా వ్యాప్తంగా నిరసనలు, దిష్టిబొమ్మల దహనాలు

నమస్తే నెట్‌వర్క్, మార్చి 25: ఆశా కార్యకర్తలపై ప్రభుత్వం దాడులు చేయించడం హేయమైన చర్య అని ఆశా కార్యకర్తల సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు అమలుచేయాలని అడిగితే అణిచివేయాలని చూడడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలని, తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్న తమను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. హామీల అమలు కోసం హైదరాబాద్‌లో ఆందోళన తమను నిర్బంధించి గాయపర్చడాన్ని నిరసిస్తూ మంగళవారం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆశా కార్యకర్తల సంఘాల బాధ్యులు ధర్నాలు, ప్రదర్శనలు, రాస్తారోకోలు నిర్వహించారు. పలు చోట్ల సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రశ్నించే వారంటే ముఖ్యమంత్రి భయపడుతున్నారని, అందుకే పోలీసులతో అరెస్టులు చేయిస్తున్నారని విమర్శించారు. ఇకనైనా తమతో చర్చలు జరిపి ఆశాలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఖమ్మం జడ్పీ సెంటర్‌లో ఆందోళన చేస్తున్న ఆశాలు

బోనకల్లు: పీహెచ్‌సీ వద్ద ధర్నా చేస్తున్న ఆశాలు

మధిర: ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న ఆశాలు

ఖమ్మం రూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు

ఎర్రుపాలెం: ధర్నా చేస్తున్న ఆశాకార్యకర్తలు

కొణిజర్ల: ఆందోళన చేస్తున్న ఆశకార్యకర్తలు

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని నిరసన

నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆందోళన

నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న నాయకులు

కూసుమంచి (నేలకొండపల్లి), మార్చి 25 : ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలలు గడిచినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ విషయంలో ఇంకా రైతుల్లో సందిగ్ధత నెలకొన్నదని, రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలని, మహిళలకు నెలకు రూ.2,500 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతుల పంట భూములకు సాగునీరు ఇవ్వాలన్నారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు ఎర్రా శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కేవీ రాంరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, ఎస్‌కే.బషీర్, రచ్చా నర్సింహారావు, లక్ష్మి, నాగేశ్వరరావు, సూర్యనారాయణ, పమీల, కొండల్‌రావు, కనమయ్య పాల్గొన్నారు

గ్రంథాలయంలో వసతులు కల్పించాలి: కలెక్టర్

పోటీ పరీక్షల అభ్యర్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఖమ్మం అర్బన్, మార్చి 25:జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో పాఠకులకు అవసరమైన వసతుల కల్పనకు కృషి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ గ్రంథాలయ అధికారులను సూచించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఆర్‌వో వాటర్ ప్లాంట్, టాయిలెట్లు, నూతనంగా నిర్మించిన ప్రహారీగోడ తదితరాలను పరిశీలించారు. ఆవరణ మొత్తం చదును చేయాలని, మొక్కలు పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారంటూ అడిగి తెలుసుకున్నారు. ఇంకా కావాల్సిన పుస్తకాల వివరాలు అందిస్తే.. పది రోజుల్లో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యదర్శి అర్జున్, లైబ్రేరియన్లు రవిబాబు, బాబురావు, క్లర్క్ విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భావోద్వేగాల అక్షరరూపమే 'శుక్లా కవిత్వం'

ఖమ్మం అర్బన్, మార్చి 25:సామాన్యుడి భావోద్వేగాల అక్షరరూపమే జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత వినోద్‌కుమార్ 'శుక్లా కవిత్వం' అని కవి ప్రసేన్ పేర్కొన్నారు. నగరంలోని ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. విద్యార్థులు జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీతల రచనలను అధ్యయనం చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ జాకీరుల్లా, బానోత్‌రెడ్డి, గౌస్, సీతారాం, రవికుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో 'న్యూఇరా' విద్యార్థికి గోల్డ్ మెడల్

ఖమ్మం అర్బన్, మార్చి 25:రోలర్ స్కేటింగ్‌లో తమ పాఠశాల విద్యార్థి లోహిత్ అభిరామ్ గోల్డ్‌మెడల్ సాధించినట్లు ఖమ్మం న్యూఇరా స్కూల్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు తెలిపారు. అండర్-8 కేటగిరీలో 500 మీటర్ల పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్నట్లు చెప్పారు. ప్రతిభచూపిన విద్యార్థిని పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఇంజం వెంకటరమణారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

బీసీ గురుకుల విద్యాలయాల్లో దరఖాస్తుల ఆహ్వానం

మధిర, మార్చి 25: మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాలయాల్లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు మధిర బాలికల గురుకుల విద్యాలయ ప్రిన్సిపల్ ఎన్ శిరీష తెలిపారు. మంగళవారం ఆమె విద్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇంగ్లిష్ మీడియంలో 2025 -26 విద్యా సంవత్సరానికి గాను 6, 7, 8, 9 తరగతుల్లో సీట్లు ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. న్నట్లు తెలిపారు. విద్యార్థులు రూ.150 చెల్లించి ఈనెల 31వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తూ చేసుకోవాలన్నారు. దరఖాస్తులను http://mjptbcadmissions.org వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

కారేపల్లి, మార్చి 25: స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను మంగళవారం నిర్వహించారు. డీఆర్డీవో ఏపీడీ చుంచు శ్రీనివాసరావు ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను డీఆర్పీలు చదివి వినిపించారు. మండలంలో మొత్తం రూ.7,45,39,985 కోట్లు ఖర్చు చేయగా కూలీలకు రూ.7.08,53,153, సామగ్రికి రూ.36,86,832చెల్లింపులు జరిగినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీదేవి, డీవీవో సక్రియ, క్వాలిటీ కంట్రోల్ డీఈ వీరయ్య, ఎంపీడీవో సురేందర్, ఎంపీవో రవీందర్ ప్రసాద్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో బానోత్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పాడిపశువులతో అదనపు ఆదాయం

కూసుమంచి(నేలకొండపల్లి), మార్చి 25: రైతులు వ్యవసాయంతోపాటు, పాడి పశువులను పెంచుకుంటే అదనపు ఆదాయం వస్తుందని గోపాలమిత్ర సూపర్‌వైజర్ జైశంకర్ అన్నారు. నేలకొండపల్లి మండలంలోని సదాశివపురంలో గోపాలమిత్ర ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువులు, గేదెలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో గోపాలమిత్రలు ఎడవల్లి నర్సింహారావు, నాగేశ్వరరావు, స్థానికులు పాండు రంగప్రసాద్, వెంకట్రావు పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్ సరఫరాకు కార్యాచరణ: ఎస్ఈ

మామిళ్లగూడెం, మార్చి 25: జిల్లాలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించినట్లు ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం సర్కిల్ పరిధిలో 184 కెపాసిటర్ల బ్యాంకులు పెట్టినట్లు తెలిపారు. వోల్టేజీ హెచ్చుతగ్గుల నివారణకు ఈ కెపాసిటర్ల బ్యాంకులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

ఫార్మసీ ఫలితాల్లో 'బొమ్మ' విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ చూపిన విద్యార్థులతో కళాశాల చైర్మన్ రాజేశ్వరరావు

ఖమ్మం అర్బన్, మార్చి 25:ఫార్మసీ నాలుగో సంవత్సర ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు సత్తా చాటినట్లు ఖమ్మం బొమ్మ ఫార్మసీ కళాశాల చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు తెలిపారు. ఈ ఫలితాల్లో తమ విద్యార్థులు వినీష 89.4 శాతం, శ్రావణి 88.2, సుష్మిత 87.2 శాతంతో రాణించినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్, సెక్రటరీ ఊదారు శ్రీధర్ తదితరులు మంగళవారం వారి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

ఆపత్కాల పంట ప్రణాళికలు, వ్యూహాలపై అవగాహన

వైరాటౌన్, మార్చి 25: ఆపత్కాల పంటల ప్రణాళికలు, అనుసరించాల్సిన వ్యూహాలపై వైరా కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎంజీ.మహదేవప్ప అవగాహన కల్పించారు. మంగళవారం వైరా రైతు శిక్షణ కేంద్రంలో వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సంయుక్త వ్యాధి నిర్ధారణ పరీక్షలు వివిధ పంటల్లో ఏ విధంగా చేపట్టాలి, చీడపీడలను సకాలంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు గుర్తించి సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.బలారామ్ పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల అరెస్టులపై ఖండన

వైరాటౌన్, మార్చి 25: హైదరాబాద్‌లో సోమవారం శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆశవర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్బంధించడం అన్యాయమని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆశావర్కర్లకు కనీస వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, తమ హక్కులు కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు.

రైతు రుణమాఫీపై చేతులెత్తేసిన కాంగ్రెస్

వైరాటౌన్, మార్చి 25: రైతు రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని, రెండు లక్షల పైన రుణమాఫీ చేయబోమని ప్రకటన చేయడం అత్యంత మోసపూరిత చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన రైతుసంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడారు. మంత్రి తుమ్మల గత ఆగస్టు, సెప్టెంబర్‌లో రెండు లక్షల రుణాలకు పైగా బ్యాంకులో అప్పు ఉన్న రైతులు ముందుగా 2లక్షల పైన ఉన్న అప్పు చెలిచాలని, తర్వాత ప్రభుత్వం ఆ రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటనలు చేశారన్నారు. ఇప్పుడు సంపూర్ణంగా రుణమాఫీ పూర్తయిందని అసెంబ్లీలో ప్రకటించడం మోసపూరిత చర్య అన్నారు. మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతిరావు, సంక్రాంతి నర్సయ్య, యనమద్ది రామకృష్ణ, మధు పాల్గొన్నారు.

పెనుబల్లి ఆసుపత్రిని సందర్శించిన వైద్యబృందం

పెనుబల్లి, మార్చి 25: కాయకల్ప ప్రోగ్రాంలో భాగంగా పాల్వంచ పీహెచ్‌సీ వైద్యబృందం మంగళశారం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించినట్లు ఆసుపత్రి ప్రధాన వైద్యులు కిరణ్‌కుమార్ తెలిపారు. సిబ్బంది ఆసుపత్రి నిర్వహణ, రోగుల వసతులపై పరిశీలించిన బృందం నివేదికను రాష్ట్ర ఆరోగ్యశాఖకు అందజేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.సోమరాజుదొర, హెడ్‌నర్సులు పీ.రేవతి, బీ.రజని, కే.ప్రమీల, పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

మధిర, (చింతకాని) మార్చి 25: సువిధ వికాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చింతకాని మండలం నామవరం ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, ట్రస్ట్ బాధ్యులు అమరనేని మన్మధరావు విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో వీరపనేని శ్రీనివాసరావు, ట్రస్టు సభ్యులు వెంపసాని వెంకటి, అమ్మా ఆదర్శ పాఠశాల చైర్మెన్ బొల్లికొండ మంగమ్మ, ఇంచార్జి హెచ్ఎం అనిత, ఉపాధ్యాయులు గండేపల్లి శ్రీనివాసరావు, ఉమా మహేశ్వర రావు, సురేశ్ , నాగమణి , హసీనా, సమ్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం

కొణిజర్ల, మార్చి 25: తనికెళ్లలోని గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థినులకు మంగళవారం ప్రీ ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐక్యూఏసీ, సీజీసీ, ఇంగ్లిష్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ కేపీ.ఐశ్వర్య, ఏ.శిరీష సమన్వయంతో నిర్వహించారు. రెజ్యూం రైటింగ్, సాఫ్ట్‌స్కిల్స్, జామ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ.రజిత, వైస్ ప్రిన్సిపాల్ ఎం.నవ్య, ఏ.ఐశ్వర్యరాణి, ఏ.రజిని పాల్గొన్నారు.

నేడు 'ఉర్సు' మహోత్సవం

ఖమ్మం, మార్చి 25: ఖమ్మం శుక్రవారపేటలోని అతి పురాతనమైన హజరత్ సయ్యద్ పీర్ గైబ్ షా వలీ దర్గా.. ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైంది. బుధవారం నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 33 ఏళ్లుగా హిందూ, ముస్లిం భక్తుల మత సామరస్యానికి ఈ ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తున్నాయి. ఏటా రంజాన్ మాసంలో 25వ రోజున ఈ వేడుకలు నిర్వహిస్తారు. ఇస్లాం సంప్రదాయ పద్ధతిలో తరవీహ్ నమాజ్ అనంతరం తుమ్మలగడ్డలోని దర్గా సేవకులు తాజ్ బాబా ఇంటి వద్ద నుంచి ప్రత్యేక ప్రార్థనలతో ఉర్సు ఉత్సవాలు మొదలవుతాయి.

దివ్యాంగులకు ఇబ్బందులు రానీయొద్దు: ఏసీ

ఖమ్మం సిటీ, మార్చి 25:యూడీఐడీ కార్డులు మంజూరు నిమిత్తం నిర్వహించనున్న సదరం శిబిరాలకు వచ్చే దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ శ్రీజ ఆదేశించారు. యూడీ